ఏడుపాయల ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు నోటిఫికేషన్

పాపన్నపేట, మే 18, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ నూతన పాలకవర్గం ఏర్పాటుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రభుత్వ కార్యదర్శి బి అనిల్‌కుమార్ నోటి ఫికేషన్ విడుదల చేశారు. ఆలయ ధర్మకర్తలుగా సేవలందిం చేం దుకు ఆసక్తిగల వారు నిర్ణీన ప్రొఫార్మలో దరఖాస్తులు చేసు కోవాలని సూచించారు. ఏడుపాయల పలకవర్గంలో 15 మంది ధర్మకర్తలను నియమించను న్నారు. ఏడుపాయల పాలకవర్గ పదవీకాలం జూన్ 3వ తారీఖుతో ముగియనుంది. ఆలయ కమిటి పదవీ కాలం ముగియకముందే నోటిఫికేషన్ జారీ చేయడం ఏమిటని మండలంలో ప్రజలు గుసగుసలా డుకుంటున్నారు. ఆలయ కమిటి పదవీకాలం ముగి సాక కొత్త కమిటి ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ అధికారులకు సమాచారం అందుతుంది. జూన్ నెల3వ తర్వాత నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉండగా ఒక నెల రోజుల ముందే నోటిఫి కేషన్ జారీ చేయడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నా రు. నెల రోజుల ముందుగానే కమిటి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ కావడం పట్ల పదవులపై ఉన్న మోజు, క్రేజు ఆల అభివృద్ధిపై చూపడం లేదేమో అని భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నర్సాపూర్‌లో యువతి అదృశ్యం

నర్సాపూర్, మే 18, ప్రభాతవార్త: ఓ యువతి అదృశ్యమైన సంఘటన నర్సాపూర్ బస్టాండ్‌లో గురు వారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం, కళ్యాణీ గ్రామానికి చెందిన కమ్మరి లక్ష్మి బతుకు దెరువు కోసం హైదరబాద్‌లోని బాచుపల్లిలో గల సాయినగర్ కాలనీలో ముగ్గురు కూతుళ్ళు, ఒక కుమారుడితో ఉంటు జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. చిన్నకూతురు మాధవి ప్రైవేటు ఉద్యోగం చేస్తుందన్నారు. ఈ క్రమంలో ఇళ్లపని ఉన్నందున గురువారం చిన్న కూతురు మాధవితో కలిసి తన స్వంత గ్రామమై కళ్యాణీకి వెల్దామని బాచుపల్లిలో మెదక్ వైపు వెళ్ళె ఆర్టీసి బస్ ఎక్కినట్లు తెలిపారు. ఈ బస్ నర్సాపూర్ బస్టాండ్‌కు రాగానే కూతురు మాధవి వాటర్ బాటిల్ తీసుకోవడానికి క్రిందకు దిగింది. తిరిగి బస్ వద్దకు రాలేదని దీంతో కూతురు గురించి నర్సాపూర్ పట్టణంలోని చుట్టు పక్కల ఎంత వెదికిన ఫలితం లేకపోగా ఎంతకు రాలేదని తెలిపారు. వెంటనే తన కూతురు మాధవి ఆచూకీ కనుక్కోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

టి.నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : తెలంగాణ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ సెంట్రల్ యూనియన్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, కార్యదర్శి మారం జగదీశ్వర్‌ను గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శుల అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ ఉద్యోగుల సమస్యలపై రాబోయే రోజుల్లో ప్రభుత్వంతో మాట్లాడి పిఆర్‌సి, డిఏలు ఇప్పించడం జరుగుతుందని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, కార్యదర్శి మారం జగదీశ్వర్‌లు తెలిపినట్లు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కొమాండ్ల విక్రమ్‌రెడ్డిలు తెలిపారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సిద్దిపేట జిల్లాకు చెందిన వారేనని అందుకే సిద్దిపేట జిల్లా ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఉద్యోగులందరూ మంచిగా పని చేస్తున్నారని చెప్పారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు కృషితో గజ్వేల్ యూనిట్ టిఎన్జీవో భవనాన్ని ప్రారంభించుకున్నామని గుర్తు చేసినట్లు వివరించారు. కరోనా సమయంలో సిద్దిపేట జిల్లా శాఖ పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టిందని చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాశాఖ సహా అధ్యక్షులు నిమ్మ సురేందర్‌రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింలు, ఉపాధ్యక్షులు మల్లేశం, నాయకులు జాబినా సుల్తానా, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పవన్‌కుమార్, లింగం, తిరుపతి, శ్రీనివాస్, అంజనేయులు, శ్రీకాంత్, రాంమోహన్, సాయిరమేష్, సత్యనారాయణ,. వెంకట్, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఆర్టీ (ఏఈఈ) రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, మే 18, ప్రభాతవార్త: వివిధ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) (సివిల్ ఇంజనీరింగ్) పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పిఎస్‌సీ ద్వారా ఈనెల 21, 22వ తేదీలలో జరగనున్న రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై గురువారం నాడు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. వివిధ ఇంజనీరింగ్ శాఖలలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఈనెల 21, 22వ తేదీన రాత పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నఉండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలని తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో సీబీఆర్టీ పరీక్ష నిర్వహణ కోసం పటాన్‌చెరువు మండలం రుద్రారం వద్ద గల గీతం యునివర్సిటీలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలకు 300 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు టీఎస్‌పీఎస్‌సీ వైబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షల సమయాలకు అనుగుణంగా అభ్యర్థులకు రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులకు ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణ విధుల గురించి స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక చికిత్స కిట్, ఓఆర్ఎస్ పాకెట్లతో వైద్య ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. టీఎస్‌పీఎస్‌సి నిబంధనలు తుచ తప్పకుండా పాటిస్తూ, సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఉపాధి కూలీలపై అడవి పంది దాడి

గాయపడ్డ ఉపాధి కూలీలు

ఝరాసంగం, మే 18, ప్రభాతవార్త: మండలంలోని బర్దీపూర్ గ్రామ శివారులో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులు చేపడుతున్న ఉపాధి కూలీలపై అడవిపంది దాడి చేసి గాయప ర్చింది. గురువారం ఉదయం గ్రామానికి చెందిన వందకు పైగా కూలీలు పని ప్రదేశంలో పనులు చేపడుతుండగా అటుగా వచ్చిన అడవి పంది జనాన్ని చూసి జంకకుండా పని చేస్తున్న కూలీలపై దాడి చేసింది. అందరు చేసిన అరుపులకు పంది పరారయింది. పది దాడిలో గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నర్సింలు, రుక్కమ్మలుగా యాలకు గురికాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అడవిపంది దాడిలో గాయపడ్డ తుక్కమ్మ, నర్సింలు

ఆయిల్‌ఫామ్ సాగు టార్గెట్ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ అధికారులకు సూచన

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో ఈ యేడు అయిల్‌ఫామ్ సాగు టార్గెట్ 18 వేల ఎకరాలని..దృఢ సంకల్పంతో ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సంబంధిత శాఖ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ అధికారులతో అయిల్‌ఫామ్ సాగుపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతులకు అత్యంత లాభదాయకం చెకురాలనే దృఢ నిశ్చయంతో అయిల్‌ఫామ్ సాగుకు పిలుపునిచ్చారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్రం మొత్తంలో అయిల్‌ఫామ్ సాగులో జిల్లాను అగ్రస్థానంలో నిలపడంలో కృషి చేసిన ప్రతి ఒక్క రిని అభినందించారు. అదే స్ఫూర్తితో 18 వేల ఎకరాల ఆయిల్‌ఫామ్ సాగు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు, ఎడిఎ, ఎఈవో,ఏఓలు మొక్కలు కొత్తవి పెట్టించడమే కాకుండా క్రితం మొక్కల సంరక్షణ కూడా అత్యంత ముఖ్యమన్నారు. పాత మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు అందించాలన్నారు. అయిల్ ఫామ్ సాగులో రైతులను ఎంపిక చేయడం డీడీ కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే ప్రక్రియను వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. జూన్, జూలై. అగస్టు నెల లోనే 50 శాతం సాగు పూర్తి చేయాలన్నారు. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్నకారు రైతులను అయిల్‌ఫామ్ సాగు వైపు మళ్లించాలన్నారు. వ్యవసాయచ ఉద్యాన వన, అయిల్ ఫెడ్ కార్పోరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను త్వరగా అందించాలన్నారు. అంతకు ముందు కోర్ కార్బనెక్స్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ హైదారాబాద్ అధ్వర్యంలో కోర్ కార్బన్ సస్టైన బుల్ రైస్ ప్రొడక్షన్ తడి-పొడి పద్ధతిలో వరి సాగుపైన పొలంలో అమర్చుకునే నీటి గొట్టం నిర్మాణం, తడి-పొడి విధానం అమలు పద్దతి, పాటించాల్సిన జాగ్రత్తలు, విధానం వలన ప్రయోజనాలను అధికారులకు వివరిం చారు. మంత్రి కెటిఆర్ సూచనల మేరకు హుస్నాబాద్ నుంచి అరబెల్ సంస్థ వారు అందించిన రోట్రేవేటర్ పని చేసే విధానాన్ని వీడియోలను తిలకించారు. సమీక్షలో అయిల్ ఫెడ్ కార్పోరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, డిఆర్డీఎ పిడి చంద్రమోహన్‌రెడ్డి, డిఎవో శివప్రసాద్, డిహెచ్ఓ సునీత, అయిల్‌ఫెడ్ కార్పోరేషన్ మేనేజర్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ నాయకులు

మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే, నేతలు

జహీరాబాద్/న్యాల్‌కల్, మే 18, ప్రభాతవార్త: అమెరికా పర్యటన ముగించుకుని హైద్రాబాద్ తిరిగి వచ్చిన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావును గురువారం ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కలుసుకుని సన్మానించారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన మంత్రి హరీస్‌రావును హైద్రాబాద్‌లోని తన స్వగృహానికి చేరుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి పుల బొకేలు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, న్యాల్‌కల్ మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు బోడ భాస్కర్, గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

బ్యాంక్ లింకేజీ అదించడంలో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు నాలుగవ స్థానం : కలెక్టర్

మెదక్ అర్బన్, మే18 ప్రభాతవార్త: బ్యాంకర్ల సహకారం, అధికారులు, సెర్ప్ సిబ్బంది సమిష్టి కృషి వల్ల మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ అదించడంలో జిల్లా గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో ఉన్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రస్తుతం సంవత్సరంలో (2023-24) బ్యాంక్ లింకేజి క్రింద 8,149 స్వయం సహాయక సంఘాలకు 491 కోట్ల 81 లక్షల ఆర్థిక సహాయం అందించుటకు ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, అందుకు గతంలో మాదిరే లక్ష్యాన్ని అధిగమించుటలో పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. గురువారం ప్రజావాణి హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయ సంఘాలకు బ్యాంక్ లింకేజికి సంబంధించి రూపొందించిన వార్షిక ప్రణాళికను స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్డీవో శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ అధికారి ఫిలిప్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో 11,339 సంఘాలకు 584 కోట్ల 80 లక్షల బ్యాంక్ లింకేజి ఇవ్వాలని లక్ష్యంగా కాగా 587 కోట్ల 80 లక్షలు అందించామన్నారు. ఆర్థిక సంవత్సరం చివరలో ప్రభుత్వం లక్ష్యాన్ని మరో వంద కోట్లకు పెంచినందున లక్ష్యాన్ని అధిగమించుటకు మార్చి నెలాఖరు వరకు శ్రమించాల్సి వచ్చిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా మధ్యలో లక్ష్యాన్ని పెంచే అవకాశాలుంటాయని, కాబట్టి గత సంవత్సరం లక్ష్యాన్ని నిర్దేశించుకుకొని వచ్చే ఫిబ్రవరి నాటికి లక్ష్యం అధిగమించేలా చక్కటి కార్యాచరణతో ముందుకెళ్లాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రధానంగా ఏపీజీవీబీ, డీసీసీబీ, ఎస్‌ఐబీ బ్యాంకులకు విస్తారమైన బ్రాంచ్‌ల దృష్ట్యా లక్ష్యాలు కూడా అధికంగా ఉంటాయని, కాబట్టి ఆయా బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు బ్రాంచ్ మేనేజర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి బ్రాంచి వారీగా, మండల వారీఅ ఇచ్చిన లక్ష్యాలను తెలిపి సాధించేలా నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అన్నారు. గత సంవత్సరంలో ఆశాజనకంగా లేని కొన్ని బ్యాంకుల ప్రగతిని సమీక్షిస్తూ ఇప్పటి నుండే ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని హితవు చెప్పారు. మహిళలు సకాలంలో రుణాలు తీరుస్తున్నారని, రికవరీ బాగుందని, కాబట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని మించి రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతానికి చేయూత ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. గ్రామీణ మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, ప్రధాన్యత రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈసారి మహిళా సంఘ గ్రూపులకు 20 లక్షల వరకు బ్యాంక్ లింకేజి ఇవ్వాలని కోరారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన ఏపీజీవీబీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, డీసీసీబీ, యూకో బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అధికారులను, ఏపీఎంను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు పీడీ భీమయ్య, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు, బ్రాంచ్ మేనేజర్లు. డీపీఎంలు, ఏపీంఎలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన అధికారులకు సన్మానం

ఉత్తమ సేవలందించిన అధికారులను సన్మానిస్తున్న జిల్లా ఎస్‌పి రమణకుమార్ దృశ్యం

సంగారెడ్డి టౌన్, మే 18, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా గడిచిన 5 నెలల్లో 10 కేసుల్లో యావజ్జీవ కారగార శిక్ష పడేలా విధులు నిర్వహించిన అధికారులకు జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఘనంగా సత్కరించారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన నెలవారి నేరాల సమీక్ష సమావేశంలో 10 కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన సంగారెడ్డి సెషన్స్ కోర్టు పిపి జె శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి కోర్టు స్పెషల్ ఫోక్సో పిపి అంనతరావుకుల్‌కర్ణి, సంగారెడ్డి ఎస్‌సి, ఎస్టీ కోర్టు అదనపు పిపి విజయ్‌శంకర్, కోర్ట్ లైనింగ్ అధికారి కే రమేష్, కె వెంకటేశం, కె రాఘవేందర్‌లను జిల్లా ఎస్‌పి ఘనంగా సన్మానించి అభినందించారు. నేరస్తులకు శిక్ష పడేలా చేస్తే మును ముందు వారు మరో నేరం చేసేందుకు జంకుతారని ఎస్‌పి సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా చేసి ఇన్వెస్టిగేషన్ అధికారులను, ఇబ్బందిని, పిపిలను ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఫ్యామిలి కోర్టు అదనపు పిపి ఎన్ కృష్ణ, ఎక్సైజ్ కోర్టు అసిస్టెంట్ పిపి రంజిత రాథోడ్, సంగారెడ్డి ఎడియం కోర్టు అదనపు పిపి లతీఫ్ ఉల్ రహమాన్, డిఎస్‌పిలు రవీంద్రారెడ్డి, భీమ్‌రెడ్డి, రఘు, వెంకట్‌రామ్‌రెడ్డి, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ బి రమేష్, సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సేవలు గ్రామాలకు విస్తరించాలి

జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం : మెదక్ ఆర్డీవో,ఎన్నికల అధికారి సాయిరాం వెల్లడి

మెదక్ మున్సిపాలిటీ, మే18 ప్రభాతవార్త : రెడ్ క్రాస్ సేవలను ప్రతి గ్రామానికి విస్తరించేలా నూతన కార్యవర్గం పని చేయాలని, ఆర్తులకు, వృద్ధులకు సేవలు అందించాలని, క్రమశిక్షణతో నేడు జల్లా స్థాయి నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని మెదక్ ఆర్డీవో, ఎన్నికల అధికారి సాయిరాం అన్నారు. గత మాసంలో మెదక్ రెడ్ క్రాస్ శాఖ వార్షిక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసుకొని 18 మందిని మేనేజ్‌మెంట్ కమిటీలో సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, రెస్ క్రాస్ ఎన్నికల నిబంధనలను పాటించి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశానుసారం గురువారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్, రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి పదవులను, అలాగే 13 మందిని జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, వారికి రెడ్ క్రాస్ నియమాలను, సేవల విధానాలను చదివి వినిపించి నూతన సభ్యుల చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. తాను కూడా రెడ్ క్రాస్ సేవల్లో పాటు పంచుకుంటానని తెలిపారు. రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ పక్షాన ఎన్నికల అధికారి, అడ్మినిస్ట్రేటీవ్ అధికారి జి. కోటిరెడ్డి శాఖ చేపడుతున్న సేవలను, రక్తదానం ద్వారా తలసేమియా వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్నామని, ఎన్నికల విధి విధానాలను చేయవలసిన సేవలను వివరించారు. రాష్ట్ర జూనియర్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మియ్యపురం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ క్రాస్ సభ్యులతో పాటు యూత్, జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్లు కూడా సేవలను అందిస్తున్నారని, జిల్లాలో స్కూళ్లలో, కళాశాలల్లో వీటిని స్థాపించాలని తెలిపారు. రాష్ట్ర పీఆర్‌వో ఓ. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ చాలా సంవత్సరాలుగా వివిధ రంగాల్లో సవేలను అందిస్తూ ఉందని తెలిపారు. రాష్ట్ర రక్తనిధి కేంద్రాల కమిటీ సభ్యులు సింగం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కొద్ది రోజుల్లో మెదక్ శాఖ వివిధ సేవలకు శ్రీకారం చుడుతుందని, రక్తనిధి కేంద్ర స్థాపనకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గం మూడు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతంది. జిల్లా చైర్మన్‌గా లయన్ డా. ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా లయన్ పి. లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులుగా సింగం శ్రీనివాస్‌రావు, కోశాధికారిగా డి.జి. శ్రీనివాస్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా టి. సుభాష్‌చంద్ర బోస్‌లు, అలాగే 13 మంది మేనేజ్‌మెంట్ సభ్యులు లయన్ దేమె యాదగిరి, లయన్ వంగరి కైలాసం, ఎల్ఎల్‌వీ ప్రసాద్, వి. దామోదర్‌రావు, వి. ప్రభురెడ్డి, మెట్టు యాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, డా. సి. గోవింద్, జలాలుద్దీన్, మొహమ్మద్ నవాజ్‌లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింద.ఇ నూతన జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశానుసారం, సభ్యుల సహకారంతో పేదలకు, వృద్ధులకు సేవలు అందిస్తానని ప్రమాణం చేశారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా కార్యదర్శి, ఆర్థిక రిపోర్టులను ఆమోదించారు.

నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : ఎస్పీ

స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా పావురాన్ని గాలిలోకి వదులుతున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మెదక్ అర్బన్, మే18 ప్రభాతవార్త: జిల్లా నూతన పోలీస్ గ్రౌండ్ నందు గురువారం ప్రారంభమైన డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిణి ప్రియద ర్శిని పాల్గొని, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియద ర్శిని మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది శాంతి భద్రలతో పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. నిత్యం పని ఒత్తిడితో విధులకు హాజరయ్యే పోలీసులకు మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యం, ఉల్లాసం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయన్నారు. అనంతరం స్పో ర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా పావురాన్ని గాలిలోకి వదిలారు. మొదటి రోజు ఆటల్లో భాగంగా ఏఆర్ హెడ్ క్వాటర్ కబడ్డీ జట్టుపై తూప్రాన్ సబ్ డివిజన్ జట్టు 31-26 పాయింట్లతో గెలుపొందింది. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకా రులను తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీ లకు జిల్లా తరపున పంపిస్తామని అన్నారు.మెదక్ డీఎస్పీ సైదులు, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, అచ్చుతరావు, ఆర్ఐ నాగేశ్వర రావు, జిల్లా సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మాధవరెడ్డి పీడీ, శ్రీనివాస్‌రావు పీడీ, మధుసూదన్‌రావు పీడీ, దేవేందర్‌రెడ్డి పీఈటీ, వినోద్ కుమార్ పీఈటీ, మధు పీఈటీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిరుత సంచారం గ్రామాల ప్రజలకు భయం.. భయం

అల్లాదుర్గం, మే18 ప్రభాతవార్త: మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని నాలుగు గ్రామాల్లో పులి సంచారం చేయడంతో ప్రజలు భయాందోళనతో వణుకు తున్నారు. అడవికి వెళ్లాలంటేనే రైతులు జంకుతున్నారు. పంట పొలాలకు వెళ్లి రావాలన్నా భయపడుకుంటూ పోవాల్సిన పరిస్థితి నెలకొంది. సాయిదంపల్లి గ్రామ శివారులో మంగళ వారం రాత్రి గేదె దూడపై పులి దాడి చేసి చంపడంతో సాయి దంపల్లి గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రైతు మల్లయ్యకు చెందిన కట్టివేసిన గేదె దూడపై దాడి చేసి నోట్లో కరుచుకొని తీసుకెళ్లే సమయంలో వరి కోత మిషన్‌ను నడిపే డ్రైవర్ లైట్ల ద్వారా చూడటంతో ఆ వాహనం ఆపి పరిగెత్తాడు. ఈ విషయాన్ని అక్కడున్న రైతులకు తెలిపాడు. బుధవారం ఫారెస్ట్ అధికారులు వచ్చి జరిగిన విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకొని గురువారం సీసీ కెమెరాలు ఏర్పాటు సినట్లు తెలిసింది. పులి సంచారం చేస్తున్నట్లు ప్రచారం జరగడంతో సాయిదంపల్లి, అల్లాదుర్గం, నీలకంటిపల్లి, అప్పాజిపల్లి శివారు లలో దట్టమైన రాళ్ల గుట్టలు, చెట్లతో నిండిన అటవీ ప్రాంతం ఉండటంతో ఈ ప్రాంతంలో చిరుత పులి సం చరిస్తున్నట్లు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల క్రితం అప్పాజిపల్లి, నీలకంటిపల్లి శివారులలో పులి సంచారం చేస్తున్న విషయాన్ని రైతులు చూసి అప్పట్లో ఫారెస్ట్ అధికా రులకు తెలిపితే, ఇది వాస్తవం కాదని వారు కొట్టి పారేశారు. మళ్లీ వారం తరువాత అదే ప్రాంతంలో పులి సంచరిస్తుందని రైతు చూసి కాలి ఆనవాళ్ల సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు అందించాడు. అయినప్పటికీ ఈ అనావాళ్లు పులికి కావని తేల్చి చెప్పడంతో పాటు, ఆ అధికారులే అప్రమత్తండా ఉండాలని ప్రజలకు సూచించడం జరిగింది. పులి సంచరిస్తున్న విషయాన్ని ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకపోవడంతోనే చిరుత పులి సాయిదంపల్లి శివారులో గేదె దూడపై దాడి చేయడంతో బట్టబ యలైనట్లు, చిరుత తిరుగుతున్నట్లు ప్రచారం జరిగింది. గత మూడు నెలల క్రితం చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఫారెస్ట్ అధికారులు చెప్పారు కానీ అమర్చలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నాలుగు గ్రామాల శివారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి చిరుత పులిని బంధించాలని ప్రజలకు కోరుతున్నారు. అప్పాజిపల్లి, నీలకంటిపల్లి గ్రామాల ప్రజలు నాలుగైదు కిలోమీటర్ల దూరం ఉన్న మండల కేంద్రమైన అల్లాదుర్గంకు నిత్యం వచ్చిపోతుంటారు. పులి సంచరిస్తున్న విషయం తెలియడంతో అల్లాదుర్గం రావాలంటేనే జంకుతున్నారు. ఒక్కొక్కరుగా రాకుండా కలిసిగట్టుగా రావాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

అప్పాజిపల్లి శివారులో గత మూడు నెలల క్రితం చిరుత పులి సంచరించిన ఆనవాళ్ళు

కొత్తూర్‌లో 20 నుండి మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ పహర్ కార్యక్రమం

కొత్తూర్, మే 18, ప్రభాతవార్త :
కొత్తూర్ పురపాలిక కార్యాలయంలోని అన్ని విభాగాల సిబ్బందితో కొత్తూర్ పురపాలిక చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కలిసి గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ పహర్ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ నుండి జూన్ 5వ తేది వరకు నిర్వహించనున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులలో రియుజ్, రెడ్యూజ్, రీసైక్లింగ్ కేంద్రాలను చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నామన్నారు. వీటి నిర్వహణ బాధ్యతను ఆయా వార్డు అధికారులకు అప్పగించారు. ఈకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముఖ్య కారణం వార్డులోని ప్రజల ఇంట్లో ఉన్న పాత సామాన్లు, బట్టలు, పుస్తకాలు,సీసాలు, కాగితాలు మొదలైనవి బయట పడేయకుండా రియుజ్, రెడ్యూజ్ రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించడమేనన్నారు. వార్డు అధికారులు ఈ కేంద్రాల గురించి సంబంధిత వార్డు ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. ఫ్లెక్సిలు పోస్టర్లు ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఎంపిక చేసిన రియుజ్, రెడ్యూజ్, రీసైక్లింగ్ కేంద్రాలు ఉదయం 7నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పనిచేస్తాయన్నారు. సెంటర్లకు తీసుకువచ్చే పాత వస్తువులను ఏవైనా సరే వాటి వివరాలు ఒక రిజిస్టర్‌లో వార్డు ఆఫీసర్లు నమోదు చేసుకోవాలని, ఆ వివరాలను ప్రతిరోజు సాయంత్రం పోర్టల్‌లో అప్డేట్ చేయాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వీరేందర్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్, కమిషనర్

మట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తలకొండపల్లి మే18,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామం నుంచి చెన్నంపల్లి పోయే రోడ్డు నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 5లోల రూపాయలతో నూతనంగా నిర్మించే మట్టి రోడ్డు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...మండలంలోని అన్ని గ్రామాల్లో లింక్ రోడ్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. వెల్జాల్ గ్రామం నుంచి చెన్నం గ్రామానికి వెళ్లేందుకు గాను రోడ్డు నిర్మాణం పూర్తయితే ఇరు గ్రామాల ప్రజలకు ఎంత సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి అంబాజీ ఆయా గ్రామాల సర్పంచ్‌లు చంద్రయ్య జయమ్మ వెంకటయ్య, హైమావతి రమేష్, సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

చెక్కు పంపిణీ : మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త యాదయ్య, ఇటీవల చెరువులో పడి మృతి చెందాడు. పార్టీ సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ కింద మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, అజీజ్, సర్పంచ్ చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

రోడ్డు పరిశీలన : మండల కేంద్రంలోని వెడల్పు పనులను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం పరిశీలించారు. ఆర్అండ్‌బి అధికారులతో త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు.

ఆరోగ్యవంతమైన సమాజం డాక్టర్ల కృషితోనే ఏర్పడుతుంది : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ మే18,ప్రభాతవార్త :
ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో డాక్టర్లదే కీలకమైన పాత్ర అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శంషాబాద్ పట్టణంలోని నిమ్స్ ఆసుపత్రి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆసుపత్రి ఎండి దిద్యాల రామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సీజనల్ వ్యాధుల నుండి తీవ్రమైన వ్యాధుల నుండి ప్రజలను కాపాడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి డాక్టర్లు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. నిమ్స్ అస్పత్రి ఏర్పడిన ఐదు సంవత్సరాలలోనే ప్రజల మనలను పొంది అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకు ప్రత్యేక కృషి చేస్తున్న డాక్టర్ రామరాజును ఆయన బృందాన్ని ప్రకాష్ గౌడ్ అభినందించి శాలువాతో సన్మానించారు. మరిన్ని శాఖలను ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్మిత రామరాజు, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య, సీనియర్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్, కొలను సుష్మామహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్త్రారి, ఎంపిటిసి యాదయ్య గౌడ్, పార్టీ నాయకులు మోహన్ నాయక్, జగన్ గౌడ్, రాము నాయక్, దవణాకర్ గౌడ్, సర్పంచ్‌లు వట్టెల సతీష్ యాదవ్, దేవరకొండ రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, పాల్గొన్నారు.

మొక్కలతోనే సమస్త జీవకోటికి మనుగడ

-నర్సరీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్

చంద్రాయన్‌గూడలో నర్సరీని పరిశీలిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి, తదితరులు

నందిగామ మే18,ప్రభాతవార్త :
మొక్కలను సంరక్షించి సమస్త జీవకోటికి ప్రాణం పోద్దామని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రాయన్ గూడ వద్ద ఏర్పాటు చేసిన నర్సరీ కేంద్రాన్ని ఆయన ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను నీళ్లు పోయించి గ్రామపంచాయతీ సిబ్బంది చేత కలుపు తీయించారు. హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు వేసవిలో ఎండిపోకుండా వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోయించాలని వనమాలికి సూచించారు. అగ్నిగోళంలా మండుతున్న వేసవిలో ప్రతి నీటి బొట్టును వృద్ధా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు. ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహాయ సహకారంతో స్వచ్ఛనందిగామగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ యాదవ్, జాంగారి రాములు, కోర్న నర్సింలు, ఎర్రగారి రమేష్, రాయ్యప్పగారి బాల్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

సర్వేంద్రియానం నయనం ప్రదానం

-కంటి వెలుగు శిబిరం ప్రారంభించిన జడ్పివైస్ చైర్మన్

నందిగామ మే18,ప్రభాతవార్త :
చీకటిని తొలగించి వెలుగులు ప్రసాదించడమే కంటి వెలుగు కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. నందిగామ మండలం వెంకమ్మ గూడలో సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఆయన ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్‌తో కలిసి కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు ఉచితంగా కంటి వెలుగు ద్వారా కొత్త జీవితాలు నింపుతున్న సిఎం కెసిఆర్ నిరుపేదల వెలుగుల దేవుడన్నారు. కంటి శుక్లాల లోపం ఉన్న ప్రతి ఒక్కరూ తమ కళ్లను కంటి వెలుగులో చూపించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వెంకమ్మగూడలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగారంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారుర్,మే 18,ప్రభాతవార్త :
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం ధారుర్ మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో నాగసముందర్ రైతు వేదికలో, గట్టిపల్లి హరిదాస్పల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధారూర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధారుర్‌లో, పిఎసిఎస్ ఆధ్వర్యంలో గురుదొడ్ల నాగారంలో కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ...రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజనాయక్, పిఎస్ఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజగుపానత, అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

మేడ్చల్‌లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలి

ఘట్‌కేసర్, మే 18, ప్రభాతవార్త:
మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సిబ్బంది పర్మనెంట్, వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె.రవిచంద్రలు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం జూన్ 6, 7 తేదీలలో మేడ్చల్ జిల్లాలో జరిగే ఎఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సిబ్బందిని కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కనీస వేతనాలు అమలు చేయడం లేదని కరోనా విపత్తు సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేశారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో ఆర్థాకలితో పనిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వేలాది మంది మున్సిపల్ సిబ్బంది కోసం ఈమహాసభల్లో భవిష్యత్తు ఉద్యమాల నిర్వహణ నిర్ణయాలు తీసుకొని మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సిబ్బంది న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఒడిషా రాష్ట్ర తరహాలో తెలంగాణలో కూడా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ రద్దు, కనీస వేతనాలు రూ.26,000లు పెంపు కోసం తదితర ఉద్యమాలు నిర్వహించబోతున్నట్లు అటువంటి మహాసభలు కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జయచంద్ర, మేడ్చల్ జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు కె.స్వామి, ఉపాధ్యక్షులు వి.హరినాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ముందు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎఐటీయూసి నాయకులు

విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

- శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి మే18,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జడ్చర్ల అమోఘ్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 700 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ....ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో వెల్జాల్ గ్రామ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం శుభసూచకమన్నారు. అదేవిధంగా రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నలుమూలల ప్రజలకు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రులను ప్రభుత్వమే కోట్ల రూపాయలను వెచ్చించి నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్, అమోఘ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వరప్రసాద్, అరుణ్ కుమార్, కీర్తి ,సుమంత్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు జయమ్మ వెంకటయ్య, చంద్రయ్య, విజయ్ కుమార్ రెడ్డి, రాములు ధరణి శివశంకర్ రెడ్డి, హైమావతి రమేష్, చంద్రధన ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల కృష్ణయ్య, చౌదర్‌పల్లి వారునడ సభ్యులు తూర్పు శ్రీను, వెల్జాల్ వార్డు సభ్యులు మనెమ్మ, యాదయ్య, విజయ్, శ్రీరామ్, జంగయ్య, పెంటయ్య గౌడ్, రైతు సమితి గ్రామ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, చెన్నకేశవులు, సాయి ,శ్రీశైలం ,మోహన్ లాల్, లక్ష్మినారాయణ గౌడ్, చంద్రయ్య, రాజు గుప్తా, రాములు, మహేష్ నేత, శ్రీకాంత్ యాదవ్, శ్రీరామ్, అశోక్, విజయ్ సుధాకర్, యాదగిరి ,శేఖర్, రవి, అమోఘ ఆస్పత్రి వైద్య సిబ్బంది, ప్రవీణ్, కురుమయ్య, సువర్ణ, శివలీల, సుజాత, వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



మేడ్చల్ మే18,ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ మున్సిపాలిటీలో ప్రత్యేక పారశుద్య పనులను (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపక నర్సింహారెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ...రానున్న వర్షా కాలం నేపథ్యంలో సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనాలు ప్రతి రోజు నడిచేలా చూడాలని సేకరించిన చెత్తను తడి, పొడి చెత్త వేరు చేసి తడి చెైను కంపోస్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. రేపటి నుండి 27వ తేది వరకు నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ విజయలక్ష్మి, మేనేజర్ శ్రీదేవి, ఇంచార్జీ ఆర్ఓ రాంచందర్, ఇంచార్జీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్ ,మున్సిపల్ సిబ్బందిత, తదితరులు పాల్గొన్నారు.

బహుజన నాయకుడు పండుగ సాయన్న

-సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి

పండుగ సాయన్న విగ్రహానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

పరిగి, కుల్కచర్ల, మే18; ప్రభాతవార్త;
బహుజన నాయకుడు పండుగ సాయన్న అని ఇప్పపల్లి సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిది లోని ఇప్పపల్లి గ్రామంలో పండుగ సాయన్న విగ్రహానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూస్వాములను ఎదిరించి పేద ప్రజలకు పంచిపెట్టిన ధీరుడు పండుగ సాయన్న అని మరుగున పడిపోతున్న ఆయన చరిత్రను ప్రజలు ఆకలింపు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయనకు కుల్కచర్ల మండల పరిదిలోని పలు గ్రామాలకు విడదీయరాని అవినాభావన సంబందం ఉందని ఆయన మరణించే నాటికి ఎక్కువకాలం కుల్కచర్ల మండలంలోనే తిరగాడినట్టు ఆయన జీవిత చరిత్ర చెబుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పద్మ రఘుగౌడ్, గ్రామ ముదిరాజ్ సంఘం అద్యక్షుడు గాదె రాములు, గుండుమల్ ఆనంద్, కమ్మరి వెంకటయ్య, కొత్తపల్లి వెంకటయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య, నర్సిములు, హన్మయ్య, నర్సిములు, ఎల్లయ్య, వెంకటయ్య, అంజయ్య, మొగులయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కడ్తాల్, మే 18 ప్రభాతవార్త : ఆనందం, ఉద్వేగం ఆప్యాయత పలకరింపులు చిన్ననాటి జ్ఞాపకాలు చిలిపి ముచ్చట్లు సెల్ఫీలు మధురమైన జ్ఞాపకాలతో ఆ ప్రాంతమంతా సందడిగా నెలకొంది. కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997,1998 బ్యాచ్‌లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులందరూ హస్తినాపురంలోని జిఎల్ఆర్ కాన్ఫరెన్స్ హాల్‌లో తమ 25 సంవత్సరాల సిల్వర్‌జూబ్లి వేడుకలను ఆత్మీయంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆనాటి గురువులైన రఘునందన్, యాదయ్య, జి.యాదయ్య, కిష్టఫర్, దశరథ్‌రెడ్డి, రాములు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. తదనంతరం తమ నుండి భౌతికంగా దూరమైన గురువులకు, స్నేహితునికి నివాళులు అర్పించారు. చిన్ననాటి స్నేహాన్ని చదువుకున్న రోజులలో చేసిన చిలిపి పనులను ఒక్కొక్కరు తమ బాల్య స్మృతులను, తాము స్థిరపడిన రంగాలను స్టేజీపై నుండి పంచుకున్నారు. బాల్యమిత్రుడైన ఫయాజుద్దిన్‌ను కరోనా వ్యాధి కాటేసిన తీరుపై రాజు (చిన్నరాజు) పాడిన హృదయ విదారక పాట అందరి కళ్లు చెమర్చేలా చేసింది. ఇవన్ని ఎదురుగా కూర్చొని గమనించిన వారి గురువులు తమ శిష్యులు వివిధ హోదాలలో ఉండడం చూసి ఎంతో మురిసిపోయారు. తదనంతరం ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన గురువులందరిని సన్మానించి వారి ఆశీస్సులను తీసుకుని శిష్యులు ఎంతో సంతోషించారు. ఇందులో తెలుగును బోధించిన జి. యాదయ్య దంపతులతో కలిసి రావడం కార్యక్రమానికి మరింత శోభ చేకూరిందని నిర్వాహకులు తెలియజేశారు. సత్కారం పొందిన తెలుగు మాస్టారు రఘునందన్ ముదివెన్ పాఠశాల గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు క్రిష్టఫర్, యాదయ్య, దశరథ్‌రెడ్డి రాములు మాట్లాడుతూ... ఆనాటి విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని గంగ యాదగిరిగౌడ్, బర్ల రామేశ్వర్ ముందుండి నడిపించారు. వారి మిత్రులు బోయపల్లి జంగారెడ్డి శ్రీపతి, జంగారెడ్డి, నల్లగోలు మహిపాల్‌రెడ్డి, తాటిపర్తి ఈశ్వర్, కాసోజురాజు, చిటుగోరు సీతారామారావు, ఆలూరి సత్యం, మంజూరు, జి. చంద్రయ్యలు సహకరించారు. వనిత, స్వప్నదేవి, శోభ, విజయలక్ష్మి, స్వప్నప్రియ, రవి, జి.వెంకటయ్య, చిన్నరాజు, రామాంజనేయులు, గడ్డం శ్రీనివాసులు, తల్లోజు గోపాల్‌చారి, ఆర్. బిక్షపతి, వల్లభదాస్ రమేష్, జి. జంగయ్య, ఆసిఫ్ తదితరులు సుమారు 35 మంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మిత్రులు

సుల్తాన్‌పల్లి కెవిదొడ్డి గ్రామాల మధ్యన కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

ఎమ్మెల్యే సన్మానిస్తున్న గ్రామస్థులు

శంషాబాద్ మే18,ప్రభాతవార్త : శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి దాని అనుబంధ గ్రామమైన కేబి దొడ్డి గ్రామాల మధ్యన ఉన్న మీని బ్రిడ్జి అధ్వాన్నంగా మారినందున వెంటనే నిర్మించాలని గ్రామస్తులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కోరారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుల్తాన్‌పల్లి సర్పంచ్ దండు ఇస్త్రారి ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్‌ను కలిసిన గ్రామ ప్రముఖులు రెండు గ్రామాల మధ్యన నిర్మించిన మిని బ్రిడ్జి పూర్తిగా ఆధ్వానస్థితికి చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని విన్నవించారు. రాబోయే వర్షాకాలంలో దీనిని పునర్నిర్మించని పక్షంలో రెండు గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని తెలిపారు. దీనితో వెంటనే స్పందించిన ప్రకాష్ గౌడ్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఫోన్ చేసి బ్రిడ్జి పునర్నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు కలిసిన వారిలో గ్రామపంచాయతీ సభ్యులు చంద్రశేఖర్, మల్లికార్జున్ గ్రామస్తులు ఎలిమినేటి గోపాల్, బల్వంత్ రెడ్డి, అశోక్ నవీన్, అక్షిత్ కుమార్, మంద రాము శ్రీకాంత్ ,సురేష్, బాలాజీ శివలక్ష్మణ్, యాదయ్య, జైపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు సిఐ జాలకు కంబాలపల్లి ఘన సన్మానం

పోలీస్‌స్టేషన్ ఆవరణలో సన్మానం పొందుతున్న సిఐ జాల ఉపేందర్

ఆమనగల్లు, మే18, ప్రభాతవార్త:
కేంద్ర హోం మంత్రిత్వశాఖ నుండి ప్రతిష్టాత్మక అవార్డు పొందిన ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జాల ఉపేందర్‌కు ఘన సన్మానం లభించింది. కడ్తాల సర్పంచు లక్ష్మినర్సింహ్మారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్యలతో కలిసి భారాస కడ్తాల మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేశ్ ఆమనగల్లు, కడ్తాల మండలాలకు చెందిన పలువురు యువకుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. పోలీస్‌శాఖలో సిఐ జాల ఉపేందర్ చేసిన ఉత్తమ సేవలను గుర్తించిన కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపిక చేసిన విషయం తెలిసిందే. దీంతో కంబాలపల్లి పరమేశ్ గురువారం ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిఐ జాల ఉపేందర్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య, ఎంపిటీసీ చంద్రమౌళి, కుమార్‌గౌడ్, డాన్ శ్రీను, మహేశ్, విఠాయిపల్లి రమేశ్, పూసలి భాస్కర్, కంబాలపల్లి అల్లాజీ, కొమ్ము ప్రసాద్, వెంకటపురం శివ, విజేందర్, భీమయ్య, రామకృష్ణ, చంటి, సురేష్, ప్రశాంత్, మైసయ్య, బాలు, శేషి, శ్రీను, రామకృష్ణ, బ్రద్రి తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి ఐక్యత చేయూత

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, మే18, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక మార్గం మానవుని జీవన విధానంలో ఎంతో మార్పు తీసుకువస్తుందని ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. భక్తిభావంతో నడుచుకునేవారు సమాజశాంతి స్థాపనలో భాగస్వామ్యులవుతారని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని మేడిగడ్డ గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీ వేంకటేశ్వర దేవాలయం నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చేయూతనందిస్తూ గురువారం రూ.1.50లక్షలు అందజేసింది. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మేడిగడ్డలో పర్యటించి విరాళం అందజేశారు. కాగా గతంలో మేడిగడ్డ తండాలో పర్యటించిన సుంకిరెడ్డి తండావాసులు ఆలయ నిర్మాణం ఆవశ్యకతను తీసుకువచ్చారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని హామి ఇచ్చారు. అందులో భాగంగానే మొదటి విడత క్రింద రూ. 1.50 అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచు మల్లేశ్‌నాయక్, తావుర్యనాయక్, చంద్రునాయక్, పత్యానాయక్, లోక్యానాయక్, ద్రసునాయక్, శ్రీను తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

శంకర్‌పల్లి, మే 18. ప్రభాతవార్త :
ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోకిల పీఏసీఎస్ చైర్మెన్ ఎలిమెల గోపాల్ తెలిపారు. గురువారం శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామ శివారులోని రైతువేదిక వద్ద పీఏసీఎస్ మోకిల వారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.... రైతులు వ్యవసాయశాఖ వారి వద్ద పండించిన పంట నమోదు వివరాలతో పాటు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్‌లతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి రావాలని సూచించారు. 17శాతం తేమ ఉండేలా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించాలన్నారు. శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రాజునాయక్ మాట్లాడుతూ.... వ్యవసాయ శాఖ వారు రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. వారు ప్రతి సంవత్సరం పండించిన పంటల వివరాలను సేకరించి రైతులకు సహకరించాలన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ.... రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకుంటామన్నారు. పండించిన పంట వివరాలను ఏఈవోలకు వివరించి పండించిన పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య, సర్పంచ్ సుమిత్రమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సరితరాజునాయక్, మాజీ సర్పంచ్ ఆనంద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాదర్ పాషా, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మెన్

కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న రోజాశర్మ

పేదలకు వరం కంటివెలుగు శిబిరాలు

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు, మే 18, ప్రభాతవార్త: కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలుచేస్తుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని విఠలాపూర్‌లో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 499 గ్రామాలకుగాను 406 గ్రామాలలో కంటి వెలుగు శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 4,67,626 మందికి వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ప్రజల కంటి సమస్యలను తొలగించడానికి కంటి వెలుగు శిబిరాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కంటి వెలుగు శిబిరాలు వరంలాంటివన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వైస్ చైర్మన్ వనితారవీందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు వెంకటేశం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఇబ్రహీంపూర్ శ్రీనివాస్, పిఏసీఎస్ చైర్మన్ సదానందం గౌడ్, సర్పంచ్ మద్దికుంట నవీన్, ఎంపీటీసీ సునీతసాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సోమిరెడ్డి, ఉప సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పద్య సౌరభం పుస్తకావిష్కరణ

పద్యసౌరభం పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు విభాగం అధ్వర్యంలో పద్య సౌరభం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.ప్రసాద్ మాట్లాడుతూ వేల యేండ్ల నుంచి దేశంలో విశిష్టమైన పద్యం మరుగున పడుతున్న సమయంలో పద్యాన్ని ఆదరించి గౌరవాన్ని అందించడం గొప్ప విశేషమన్నారు. తాను చదివిన, ఉద్యోగం చేస్తున్న కళాశాల నుంచి తాను రచించిన పుస్తకం ఆవిష్కరించడం విద్యార్థులకు సాహిత్య పరమైన స్ఫూర్తిని అందించడమే ఉద్దేశమన్నారు. డాక్టర్ బేతలపల్లి గోపాల్‌రెడ్డి, డాక్టర్ మట్టా సంపత్‌కుమార్, కళాశాల తెలుగు విభాగాధిపతి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ డా॥ మధుసూదన్, డా॥ గోపాలసుదర్శనం, డా॥భవాని, డా॥ అయోధ్యరెడ్డి, డా॥ పల్లవి, బూర్ల చంద్రశేఖర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

తొగుట, మే 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లి, బండారుపల్లి, ఎల్లారెడ్డిపేట రోడ్డుకు మహర్దశ కల్పించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు చిత్రపటానికి పెద్దమాసాన్‌పల్లిలో గురువారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోలుకంటి రాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంతో పాటు తొగుట మండల అభివృద్ధికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదుపల్లి అంజనేయులు, అరిగే కరుణాకర్, దుద్దెడ ప్రశాంత్, కటికనబోన ఆంజనేయులు, అందుగుల శ్రీకాంత్, కొమురవెల్లి అజయ్,కిషన్, ప్రశాంత్, రంజిత్, అంజి, వంశీ, ఏసు దేవరాయ, నవీన్, నిఖిల్, నితిన్, స్వామి, అభిషేక్‌గౌడ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, మే 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్డ స్వామి ఆధ్వర్యంలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణలో భాగంగా వివిధ రకాల ఆటలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎంపి డిఓ అనురాధ, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మంజుల, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. కబడ్డీలో రసులాబాద్ మొదటి బహుమతి పొందగా, వాలీబాల్‌లో ఐనాపూర్ మొదటి బహుమతి పొందింది. లాంగ్‌జంప్‌లో మొదటి బహుమతి అజయ్, షాట్‌పుట్‌లో మొదటి బహుమతి సాయి, మహిళ విభాగం లో గెలిచారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కిరణ్, బాలరాజు, జూనియర్ అసిస్టెంట్ బాలచంద్రం, రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, కారోబార్ రాజు, వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ రాజర్షిషాను కలిసిన జెడ్పీటీసీ మహేష్‌గుప్త

శివ్వంపేట, మే 18 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ రాజర్షిషాను జిల్లా పరిషత్ ప్రజాశ్రేయ సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పిటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్‌గుప్త కలెక్టర్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. శివ్వంపేట మండలంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి శివ్వంపేట సమీపంలోని ఒకే ఒక రా బాయిల్డ్ రైస్‌మిల్లులకు ఇచ్చినందున మండల రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని మహేష్‌గుప్త కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేకాకుండా దగ్గరలో ఉన్న రైస్‌మిల్లులకు కూడా కొనుగోలు చేయడానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మహేష్‌గుప్త తాము అందించిన విజ్ఞప్తికి కలెక్టర్ రాజర్షిషా సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, పాలక మండలి సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్ ఉన్నారు.



మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసిన మహేష్‌గుప్త

నాటికి నేటికీ ప్రజలు మార్పును గమనించాలి

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

చేర్యాల, మే 18, ప్రభాతవార్త : ఆనాటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న తెలంగాణకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనించాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం చేర్యాల మండలం రూరల్ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం స్థానిక వాసవీ గార్డెన్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత పంట పొలాలకు 24 గంటల కరెంటు అందుతుందని గతంలో లేక పంటలు ఎండిపోయేవన్నారు. సీఎం కేసిఆర్ చొరవతో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు ఎండాకాలంలోనూ నిండుకుండలా ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న పాఠశాలలను మన ఊరు మన బడి కింద అభివృద్ధి చేసుకుంటున్నామని, మత్స్య సంపద పెరిగిందని అన్నారు. దేశంలో అత్యద్భుతంగా అభివృద్ధి చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణానేనని ఆయన అన్నారు. మండలంలో ఇప్పటివరకు 13 కోట్ల రూపాయలు రైతు బీమా కింద చెల్లించామని, రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తెస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ముత్తిరెడ్డి తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 45 చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఎంపిపి వుల్లంపల్లి కర్ణాకర్, వైస్ఎంపిపి నవీన్‌రెడ్డి, ఎయంసీ వైస్ చైర్మన్ పూర్మ వెంకట్‌రెడ్డి, నాలుగు మండలాల యూత్ ఇంచార్జ్ శివగారి అంజయ్య, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు తాటికొండ సదానందం, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ

చేర్యాల మండలం పాతదొమ్మాట గ్రామంలో నూతనంగా నిర్మించిన డబల్ బెడ్‌రూం ఇండ్లను ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పంపిణీ చేసి పట్టాలు అందించారు. అంతకుముందు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతి, మహిళా భవనాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆరిఫా,ఎంపిడివో తారిక్ అన్వర్, ఏపిఎం బాబురావు, ఆర్ఐ రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ గాడిపెల్లి సుభాషిని, వార్డు సభ్యులు, ఎంపిటీసీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

'10'లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి

ములుగు, మే 18 (ప్రభాతవార్త): విద్య అనే ఆయుధం మనలో ఉండి చక్కటి సంకల్పంతో ముందుకు సాగితే ప్రపంచాన్ని జయించవచ్చని ములుగు పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. తునికిబొల్లారం జెడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన టి.పూజ 9.2 జిపిఏ, కె.రేణుక 8.7 జిపిఏ, ఎం.శిరీష 8.5 జిపిఏ సాధించిన విద్యార్థినిలకు రూ.4వేల చొప్పున మెడిసిన్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటు పొందిన బీద కుటుంబానికి చెందిన కృపావతికి రూ.5వేల నగదు బహుమతిని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలని వారు సూచించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సందుగారి నర్సింహారెడ్డి, అచ్చాయిపల్లి సర్పంచ్ రామచంద్రం, ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు భరోసా బిఆర్ఎస్ ప్రభుత్వం

ములుగు, మే 18 (ప్రభాతవార్త): రైతుల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సందుగారి నర్సింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్ అన్నారు. ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం వారు సందర్శించి రైతులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సిఎం కెసిఆర్ అనునిత్యం రైతుల అభివృద్ధి కోసమే ఆలోచిస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రెతులు ఎవరూ అధైర్యపడవద్దని సిఎం కెసిఆర్ ఆదేశానుసారం తడిసిన ధాన్యం సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు వారు భరోసా కల్పించారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళ ఆందోళన

తహసీల్దార్ గియాస్ ఉన్నీసీ బేగంతో మాట్లాడుతున్న బాధితురాలు దీనాకేథరిన్

హుస్నాబాద్, మే 18, ప్రభాతవార్త : హుస్నాబాద్ పట్టణంలోని తహసీర్ కార్యాలయం ఎదుట మండలంలోని మీర్జాపూర్ గ్రామానికి చెందిన మహిళ దీనా కేథరిన్ బైటాయించి ఆందోళన చేపట్టింది.గ్రామంలో ఉన్న తమ ఎకరం పొలాన్ని బిఆర్ఎస్ నాయకుడు కబ్జా చేశారని ఆరోపిస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. 12 ఏళ్ల క్రితం బిఆర్ఎస్ నాయకుడు గొల్ల వీరయ్య తన పెండ్లి కట్నం డబ్బులు 3లక్షలు అప్పుగా తీసుకుని తిరిగి ఇస్తానని ఇవ్వడం లేదని, అంతేకాకుండా త్రమ భూమిని కబ్జాచేసి తన కుటుంబాన్ని బయాందోళనకు గురిచేస్తున్నారని బాధిత మహిళ వాపోయింది. తన డబ్బులు ఇవ్వాలని ఆ నాయకుడి ఇంటికి వెళితే తనపై హత్యాయత్నానికి ప్రయత్నించారని ఆరోపించింది. తనకు రావాల్సిన మూడు లక్షలతో పాటు భూమిని ఇప్పించాలని తహసీల్దార్‌కు విన్నవించగా న్యాయం చేస్తామని తహసీల్దార్ గియాస్ ఉన్నిసా బేగం హామీ ఇవ్వడంతో మహిళ ఆందోళన విరమించింది.

నేటి నుంచి నర్సాపూర్‌లో పారిశుద్ధ్య వారోత్సవాలు

నర్సాపూర్, మే 18, ప్రభాతవార్త: ఈ నెల 19 నుండి నర్సాపూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ మున్సిఫల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కమిషనర్, సంచాలకులు పురపాలక పరిపాలనాధికారి ఆదేశాల మేరకు త్వరలో వర్షాకాలం ఆరంభమవుతున్నందున నర్సాపూర్ పురపాలక పరిధిలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాలు ఈ నెల 19 నుండి 27 వరకు కొనసాగుతాయన్నారు. పారిశుధ్య కార్యక్రమంలో బాగంగా మురికి కాలువలను, రోడ్లను శుభ్రం చేయుడం, వీధిదీపాల మరమ్మతులు, మంచినీటి ట్యాంక్‌లను పరిశుభ్ర పరచడం, పైప్ లైన్ లీకేజిలను మరమ్మతులు చేయడం, శిథిలమైన భవనాలను తొలిగించడం, జరుగుతుందని నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలోపురపాలక సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన సిఎం కెసిఆర్

-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రంలో బీడు భూములు దర్శనమిచ్చేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ విప్లవాత్మకమైన చారిత్రాత్మకమైన ఆలోచన విధానాల ద్వారా నాటి బీడు భూములను నేడు పంటపొలాలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కెసిఆర్ సంపదను సృష్టించారన్నారు. కాళేశ్వరం, మల్లన్నసాగర్, సీతారాముల ఎత్తిపోతల నిర్మాణం, పాలమూరు రంగారెడ్డి నిర్మాణం, మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో 56వేల చెరువులలో పూడిక తీత లాంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. మూడు లక్షల కోట్ల అప్పుతో 10 లక్షల కోట్ల సంపదను సృష్టించిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు, సంతోషం తీసుకువచ్చారని, ప్రాజెక్టుల నిర్మాణంతో రైతుల యొక్క సంపద పెరిగి రైతులకు భరోసా ఏర్పడిందన్నారు. గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను బాగు చేయడానికి ప్రతి గ్రామంలో కులవృత్తులను ప్రోత్సహించి గొల్లకురుమ యాదవ సోదరులకు గొర్రెల యూనిట్‌లను, మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కల్లుగీత కార్మికులకోసం ప్రతి గీత కార్మికునికి నెల నెలా పెన్షన్ అందిస్తున్నారన్నారు. దళిత బంధు పథకం ద్వారా రూ.10 లక్షలు అందిస్తూ దళితుల అభ్యున్నతికి కృషి చేస్తూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత కెసిఆర్‌దే అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన బతుకులు బాగుపడ్డాయని, కెసిఆర్‌వల్ల లాభం జరిగిందని, 2014 ముందు తెలంగాణలో ఎకరం భూమి విలువ ఎంత ఉండేది ఇప్పుడు ఎంత పెరిగిందో చూడాలన్నారు. సిఎం కెసిఆర్ సారధ్యంలోనే తెలంగాణ రాష్ట్రం బాగుపడిందని స్పష్టం చేశారు.

గజ్వేల్ దళితులకు దళితబంధు మరిచిన సిఎం కెసిఆర్

-మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి

గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సిఎం కెసిఆర్ నియోజకవర్గంలో దళితులను చిన్నచూపు చూస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం గజ్వేల్ నియోజకవర్గ దళితులకు ఇవ్వడం మరిచిపోయారన్నారు. దళితబంధు సరిగ్గా ఇవ్వలేనివారు కొత్తగా బిసి బంధు అంటున్నారని, దళితబంధు గజ్వేల్‌లో అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు 45 ఎకరాలకుపైగా దళితుల భూములను రైల్వేలైన్‌కు, డంప్ యార్డుకు, కాలువలకు ప్రభుత్వం తీసుకుందన్నారు. దళితులను చిన్నచూపు చూడడం సిఎం కెసిఆర్‌కు తగదని హెచ్చరించారు. కెసిఆర్ పేరుకేమో గజ్వేల్‌లో జిగేల్ జిగేల్ అంటున్నా ముఖ్యమంత్రిగా సొంత ఇలాకాలో ఇప్పటి వరకు దళితులకు న్యాయం చేయలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు దళితులు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు దళిత వాడను సందర్శించి అందరికి న్యాయం చేయాలన్నారు.

ఒబిసి సమ్మేళనానికి తరలివెళ్లిన బిజెపి నాయకులు

సమ్మేళనానికి తరలి వెలుతున్న నర్సాపూర్ బిజెపి నాయకులు

నర్సాపూర్, మే 18, ప్రభాతవార్త: నర్సాపూర్ నియోజకవర్గం నుండి బిజెపి ఒబిసి సమ్మేళనానికి గురువారం భారీఎత్తున ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపగారి రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాగోల్‌లోగల శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న సమ్మేళనానికి నాయకులు భారీగా తరలివెళ్లారు.గ్రామాల నుండి బిజెపి, ఓబిసి నాయకులు కార్యకర్తలు నర్సాపూర్‌కు తరలిరాగా వాహనాల్లో తరలి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్,గోడ రాజెందర్, రమేశ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాగేశ్ తరిలివెళ్లారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

నర్సాపూర్, మే 18 ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ట్యాబ్ ఎంట్రీ కొనసాగించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ నిర్వాహకులకు సూచించారు.గురువారం చిన్నచింతకుంట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, ట్యాబ్ ఎంట్రీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమయ్యేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌తో పాటు ఎంపిడిఓ మార్టిన్ లూథర్, సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్, ఏపిఎం మార్గం గౌరిశంకర్, సిసి ప్రవీణ,సిఏలు లక్ష్మి, నాగరత్న,సెంటర్ నిర్వాహకులు గ్రామ పెద్దలు, రైతులు, హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలే నా బలం..బలగం : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

టేక్మాల్, మే 18 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలం బలగమని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. గురువారం బొడ్మట్‌పల్లి గ్రామ చౌరస్తాలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కార్యకర్తలతోకలిసి బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. ముస్లాపూర్ ఫంక్షన్ హాల్‌లో టేక్మాల్ మండల ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు పట్టుకొమ్మలు కార్యకర్తలేనన్నారు. స్థానిక నినాదంతో ఎన్నికల్లోనగెలుపొందిన తాను స్థానికులకు ఎప్పటికి మరిచి పోలేనన్నారు. స్థానికంగా ఉంటా పిలిస్తే పలుకుతా అంటూ క్రాంతికిరణ్ కార్యకర్తలకు భరోసా నిచ్చారు.స్థానికులే రాజకీయంగా ఎదగలన్న ఉద్దేశంతో స్థానికులకే వారి గ్రామాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డక అమలుపరిచిన అభివృధి సంక్షేమ ఫలాల గురించి ఇతర రాష్ట్రాలలో చర్చించుకుంటున్నారన్నారు. దూరదృష్టిగల నాయకుడు సిఎం కేసిఆర్ అని అభివర్ణించారు. ఆయన పాలనలోనే రాష్ట్రం బంగారు తెలంగాణగా మారడం తథ్యంమన్నారు. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపడితే తెలంగాణలో అధికారం మాదే అనడం అవివేకమన్నారు.

సిఎం అభ్యర్థినే ఇప్పటి వరకు అనుకొని కాంగ్రెస్ తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం అనేది కల్లా అన్నారు. ఆ పార్టీల కల్లబొల్లి మాటలకు ఎవరు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎల్‌సీ మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు వీరప్ప,మండల ప్రధానకార్యదర్శి అవినాష్ కుమార్, ఎంపిపి అధ్యక్షులు స్వప్నరవి, సొసైటీ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, నాయకులు మోక్తార్, భాస్కర్, సిద్దయ్య, సాయిలు, సర్దార్ సలీం, పాల్గొన్నారు.

నేటి నుంచి భగళాముఖి శక్తిపీఠం వద్ద అన్నదాన వితరణ

శివ్వంపేట, మే18 ప్రభాతవార్త: మండల కేంద్రంలోగల శ్రీబగళాముఖి బాలాలయం(శక్తిపీఠం)లో ఈ నెల 19వ తేదీ అమావాస్య రోజు నుంచి ప్రతి అమావాస్య రోజుల ప్రజలకు అన్నదాన వితరణ చేయనున్నట్లు మాజీ సర్పంచి పబ్బా రమేష్‌గుప్త, స్వరూప, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, స్వాతి దంపతులు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్గీయ పబ్బా రామవ్వ, పబ్బా అంజయ్యల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు స్పష్టం చేశారు. ఈ మహోన్నత ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రి రాజకీయ సలహదారు, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు కూడా హాజరు కానున్నారు. శివ్వంపేట మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పెద్దఎత్తున హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏవో

కౌడిపల్లి, మే 18, ప్రభాతవార్త: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి స్వప్నజాదేవ్ హెచ్చరించారు. గురువారం కౌడిపల్లిలోగల రైతువేదికలో మండల వ్యాప్తంగా విత్తనాలు విక్రయించే డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే వానాకాలం నాటి నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. డీలర్లు తప్పనిసరిగా విత్తన, పురుగు మందుల లైసెన్సుకు సంబంధించి అన్ని ప్రమాణాలు పాటించాలని ఆమె సూచించారు. అనంతరం విత్తన విక్రయ డిలర్ దుకాణానికి వెళ్లి డీలర్లు ఏవిధంగా నియమాలు పాటించాలనే దానిని స్వయంగా వ్యవసాయాధికారి చేసి చూపించారు. కార్యక్రమంలో ఎఎస్సై శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ తారాబాయి, ఎఈఓలు దివ్య, సృజన, రాజశేఖర్‌గౌడ్, డీలర్లు పాల్గొన్నారు.

క్రీడకారిణికి కెఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త: జాతీయ స్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన పేద క్రీడాకారినికి కెఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు చేయూతనందించారు. మిట్టపల్లి గ్రామంలోని గురుకుల కళాశాలలో చదువుతున్న మోతే అంజలి ఇటీవల జాతీయస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. హైదారాబాద్‌లోని ఫుట్ బాల్ అకాడమీ అధ్వర్యంలో అమెను జట్టుకు ఎంపిక చేసిన ఉండానికి అక్కడ సౌకర్యాలు లేకపోవడంతో విషయాన్ని కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కెవిఆర్ దృష్టికి కోచ్ అజర్ తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన అయన మోతే అంజలి హైదారాబాద్‌లో ఉండడానికి అవసరమయ్యే మూడు నెలల ఖర్చుల నిమిత్తం రూ.14100 చెక్‌ను గురువారం క్రీడాకారిణికి అందించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండ రాజ్‌కుమార్, ఎజాజ్ పటేల్, ఫౌండేషన్ సభ్యులు ఖదీర్, అలీమొహమ్మద్ యూసుఫ్, ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

రాయిలాపూర్‌లో కంటివెలుగు శిబిరం ప్రారంభం

కౌడిపల్లి, మే 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలోగల పల్లె దవాఖానాలో కంటివెలుగు శిబిరాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామాగౌడ్‌తో కలిసి ఎంపిపి రాజునాయక్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కుర్మ శేఖులు అధ్యక్షత సమావేశాని జరిగింది. ఈ సందర్భంగా సార రామాగౌడ్ మాట్లాడుతూ కంటివెలుగులో ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి అద్దాలు అందజేస్తారన్నారు. అలాగే అవసరమైతే కార్పొరేటర్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కవితాఅమర్‌సింగ్‌రాథోడు, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిటీసి సార స్వప్న కిషోర్‌గౌడ్, తునికి ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు సంజీవులు, అమర్ సింగ్ రాథోడు, సార కిషోర్‌గౌడ్, డాక్టర్ సృజన, కంటి వెలుగు సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన ఫ్లెక్సీలు

వివాదాస్పదంగా మారిన బస్టాండ్‌లోని ఫ్లెక్సీ

శివ్వంపేట, మే 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణం కోసం వేచి ఉండే ప్రజల కోసం శివ్వంపేటలో నిర్మించిన బస్టాండ్ (ప్రయాణ ప్రాంగణం)కు స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు కొంతమంది నాయకులతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారిందని చెప్పవచ్చు. బస్టాండ్ పై ప్రయాణ ప్రాంగణం అని రాయాలి కానీ, దానిపై ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడం అధికారదాహానికి నిదర్శనమని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇరు వైపులా ఉన్న పార్టీల ఫ్లెక్సీలను తొలగించిన గ్రామ పంచాయితీ పాలకవర్గం బస్టాండ్‌పై ఉన్న ఫ్లెక్సీలు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు కూడా కనిపించడం లేదా, లేక పట్టించుకోవడం లేదా అని విమర్శిస్తున్నారు. నర్సాపూర్-తూప్రాన్ రహదారికపై ప్రయాణం చేస్తున్న వారికి ఇది ఏ ఊరు బస్టాండ్ అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రజలందరికీ సంబంధించిన ప్రయాణ ప్రాంగణం కాబట్టి ఫ్లెక్సీని తొలగించాల్సిన అవసరం ఉందని స్థానికులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ పంచాయితీ పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.

మంత్రి హరీష్‌రావును కలిసిన మున్సిపల్ చైర్మన్

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త): అమెరికా ప్రయాణం ముగించుకొని విజయవంతంగా తిరిగి హైద్రాబాద్‌కు చేరుకున్న సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైద్రాబాద్‌లోని తన నివాసంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరాతీసి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గడా నిధులతో రైతులకు మిషన్ అందజేత

మర్కుక్, మే 18 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా ధాన్యం తాలు పట్టే మిషన్ ఒక్కటే ఉండడంతో ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం అవుతుండడంతో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డికి పలుమార్లు విన్నవించుకున్నారు. దీంతో స్పందించిన గడా అధికారి రైతులకు గురువారం నూతన మిషన్‌ను సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ ప్రవీణ్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి మిషన్‌ను ప్రారంభించారు.



కొల్చారం : గురువారం కొల్చారం మండలం నుంచి ఒబిసి మీటింగ్‌కు తరలివెళుతున్న బిజెపి నాయకులు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికైన నిర్మల జగ్గారెడ్డిని సన్మానిస్తున్న మైనార్టీ నాయకుల దృశ్యం

రెండోసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నిర్మలరెడ్డి

సంగారెడ్డి టౌన్, మే 18, ప్రభాతవార్త: జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా (డిసిసి) తూర్పు నిర్మల జగ్గారెడ్డికి అవకాశం దక్కడంతో మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్మలరెడ్డికి మైనార్టీ నాయకులు మౌలానా, జమీరుద్దీన్, కుత్బోద్దీన్, ఆరిఫ్, సాజిద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

చీలపల్లి గ్రామ సర్పంచ్ వీరన్న పాటిల్

కంటి అద్దాలను అందజేస్తున్న సర్పంచ్, ఎంపిటిసిలు

మునిపల్లి, మే 18, ప్రభాతవార్త: మునిపల్లి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చీలపల్లి గ్రామ సర్పంచ్ వీరన్న పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని చీలపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిటిసి లక్ష్మి నగేష్‌తో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిఎం కెసి ఆర్ రాష్ట్ర ప్రజలు ఎవరూ కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతోపాటు మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని అన్నారు. కంటి ఆపరేషన్లు సైతం చేయించేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు వార్డు సభ్యులు, వైద్యాధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

శంకర్‌పల్లి, మే 18. ప్రభాతవార్త : శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూర్ గ్రామంలో గల వాణివేణు వాల్మీకి గురుకుల ఆశ్రమంలో ఉంటున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులకు తోడుగా మేముఉన్నామని వారి అవసరానికి ఒక హెవెన్ స్పార్క్ ప్రింటర్‌తో పాటు నిత్యవసర సరుకులను 100కిలోల సోనామసూరి బియ్యం, 10కేజీల కందిప్పు, 15కేజీల గోల్డ్ డ్రాప్ స్వీట్ ఆయిల్, 19కేజీల ఉప్మారవ్వ, 10కేజీల ఇడ్లీ రవ్వ, 10 కేజీల గోదుమ రవ్వ, 10 కేజీల బొంబాయి సేమియా, 10 కేజీల గోదుమ పిండి, 5 కేజీల మినుమపప్పు, 4కిలోల చింత పండు మొదలగు వంట సామాగ్రిని ఆశ్రమ సూపర్ వైజర్ నాయుడికి అందివ్వడం జరిగింది. ఈసందర్భంగా షిరిడి సాయి సేవాదళ్ ఫౌండర్ కళ్ల రత్నాకర్‌రావు, సామాజిక కార్యకర్త ఉపాధ్యాయులు మద్దుల్ల అశోక్ మాట్లాడుతూ.... ఆశ్రమంలో ఉంటు చక్కగా చదువుకుని జీవిత విడుదలైన ఎస్ఎస్‌సీ, ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తెలివితేటల్లో ఎవరు కూడా తక్కువేమి కాదని, అందరికి సమాన మైనటువంటి ఐక్యూ ఉంటుందని, కాబట్టి ఎవరైతే చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుతారో వారికి మంచి ఫలితాలు దక్కుతాయన్నారు. విద్యార్థులు మరింత రెట్టింపు ఉత్సాహంతో చదువుల్లో, ఆటపాటల్లో ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైనటువంటి ఫలితాలు సాధించి ఆశ్రమ నిర్వాహకులైన వాల్మీకి గణేష్, హరికిషన్‌లకు మంచి పేరు తేవాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీశిరిడి సాయి సేవాదళ్ సభ్యులు, హెవెన్ స్పార్క్ ప్రింటర్ దాత శ్రీసింహాద్రి జనార్ధన్‌రావు, శ్రీని వాస్, దుద్దుకూరి శ్రీనివాస్‌రావు, శివసాయిరామ్, చక్రధర్‌రావు, జితేంద్ర గౌడ్, సంతోష్‌కుమార్, వాల్మీకి ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథంలో గ్రామ పంచాయితీలు

-రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ రవీందర్

కడ్తాల్,మే 18 ప్రభాతవార్త :
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల, పల్లెల తండాల రూపురేఖలు మారాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డిప్యూటీ కమిషనర్ పి. రవిందర్ అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో నిన్నటి నుండి 23వ తేదీ వరకు జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కడ్తాల్ గ్రామ పంచాయతీని డిప్యూటీ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల గురించి స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో పారిశుద్ధ్యంలో అలసత్వం వహించరాదని, తడి,పొడి చెత్తను సేకరించి వేరు చేయాలని సూచించారు. తడి,పొడి చెత్త వేరుచేయడం ద్వారా ఎరువును తయారు చేసుకోవచ్చని తద్వారా గ్రామ పంచాయతీకు ఆదాయ సమకూర్చుకోవచ్చని సూచించారు. గ్రామ పంచాయతీలో పల్లె ప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా రైతు వేదిక, పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డు, వైకుంఠధామాలను సందర్శించి పరిశీలించి పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో విశాలమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనం, వైకుంఠధామాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, అశోక్,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్,సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే
సిఎం కెసిఆర్ ధ్యేయం : ఎమ్మెల్యే

కడ్తాల్,మే 18 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని స్వరాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను జడ్పీటీసి దశరథ్‌నాయక్, సర్పంచ్ గుర్క కృష్ణ యాదవ్, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ చల్లంపల్లి గ్రామంలో నూతనంగా పోస్టాఫీస్ మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పేదల ప్రభుత్వమని రైతుల ప్రభుత్వమని గ్రామాలలో చేతి కులవృత్తుల వారికి చేయూతనిచ్చిన ప్రభుత్వమని కొనియాడారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు జోగు వీరయ్య, సర్పంచ్‌లు గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, కమ్లి బిక్యనాయక్, సులోచన, సాయిలు, ఎంపిటిసి సభ్యులు మంజుల చంద్రమౌళి, లచ్చిరాం నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు రాజేందర్‌యాదవ్, రమేష్, పూజదేవ నాయక్, జైపాల్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

కెరీర్ ఎంపిక కోసం కాలేజ్ దేఖో ప్రారంభించిన కాంపస్

అతిపెద్ద ఉన్నత విద్యా ఎకోవ్యవస్థ కాలేజ్ దేఖో తన తాజా ఆవిష్కరణ కెరీర్ కాంపస్‌ను ప్రారంభించింది. కంపెనీ యొక్క విద్యార్థి-ముందు అనే ధోరణికి అనుగుణంగా కెరీర్ కాంపస్ విద్యార్థులకు వ్యక్తిగత వ్యక్తిత్వ లక్షణాల ఆధారంగా కెరీర్ అవకాశాలను సిఫారసు చేయడము ద్వారా వారి ఆదర్శవంతమైన తగినటువంటి రూపొందించబడిన సాధనము. ఈ ఆఫర్ ప్రపంచవ్యాప్తంగా ఆమోదించబడిన ఒక హాలండ్ పర్సనాలిటీ ట్రెయిట్స్ టెస్ట్ ఆధారంగా నిర్వహించబడే ఒక సైకోమెట్రిక్ పరీక్ష ఆధారితము ఇది విద్యార్ధులకు తమ నిజమైన నైపుణ్యాలను వెలికి తీస్తూ మరియు సంభావ్య కెరీర్ మార్గాలను గుర్తిస్తూ కెరీర్ ఆసక్తుల గురించి మరింత అవగాహన పొందుటకు సహాయపడుతుంది.

అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తుల దృశ్యం

ఘనంగా బోరంచ పోచమ్మ జాతర ఉత్సవాలు

మనూర్, మే 18, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలో నల్లపోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో 7 వారాల జాతర ఉత్సవాలు కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. జాతర ఉత్సవాల్లో భాగంగా 4వ వారమైన గురువారం ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తుల అమ్మవారి నామస్మరణతో మారోమ్రోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ లక్ష్మణ్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

సర్కారు దవఖానాలో సరైన సౌకర్యాలు

-సద్వినియోగం చేసుకోవాలని కార్పోరేటర్ల సూచనల

పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ల దృశ్యం

రామచంద్రాపురం, మే 18, ప్రభాతవార్త: సర్కారు ధవఖానాలో సరైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, రోగులు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డిలు సూచించారు. రామచంద్రాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్పోరేటర్లు ఆసుపత్రిలో చికిత్సలు అందుకుంటున్న రోగులతో పలు విషయాలను అడగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్ యాదవ్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుందని, అందుకు ప్రజలు ప్రయివేటుకు పోయి పైసలు పాడుచేసుకోకుండా సర్కారు ధవఖానాకు పోయి చికిత్సలు అందుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సమస్యలపై, ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలపై (ప్రహరీగోడ, గదుల్లో ఫ్యాన్లు, పేయింటింగ్, ఇంటర్నెట్, స్టేషనరీ, బయో మెడకల్ వేస్ట్, రవాణా చార్జీలు తదితర) చర్చించి ఏర్పాటుకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ నాగరాజు, కుమారి, జ్యోతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలి.. ఆర్‌డిఓకు వివోఏల వినతి

ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేస్తున్న వివోఏల దృశ్యం

జహీరాబాద్, మే 18, ప్రభాతవార్త: తమపై పనిభారం తగ్గించాలని ఇందిరా క్రాంతి పథకం వివోఏలు గురువారం ఆర్‌డిఓ రమేష్‌బాబుకు వినతి పత్రం అందచేశారు. సిఐటియు ఆధ్వర్యంలో వివోఏలు ఆర్‌డిఓ కార్యాలయానికి చేరుకుని వినతి పత్రం అందించి మాట్లాడారు. గత 32 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకుపోయి పరిష్కారం అయ్యేలా చూడాలని వినతి చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహిపాల్, వివోఏలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వక్ఫ్ బోర్డు భూ బాధితుల మొర



తహసీల్దార్‌కు మొరను వెల్లబోసుకుంటున్న వక్ఫ్ బోర్డు భూ బాధితుల దృశ్యం

జహీరాబాద్(కోహీర్), మే 18, ప్రభాతవార్త: తమ భూములు తమకే ఇప్పించాలని వక్ఫ్‌బోర్డు భూ బాధితులు గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. నియోజవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలో గురువారం భూబాధితులు రెవిన్యూ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ తమ తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ పంట భూములను 2000 సంవత్సరంలో వక్ఫ్‌బోర్డు భూములుగా రికార్డులు బదులాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. వారసత్వంగా వచ్చిన తమ భూములను తమకే ఇప్పించి ఆదుకోవాలని బాధిత రైతులు వినతి చేశారు.

ప్రజా సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ పాటుపడుతుంది

-పరిగి శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి

కుల్కచర్ల మే18; ప్రభాతవార్త; ప్రజా సంక్షేమానికి సిఎం కేసిఆ ర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టి పాటుపడుతుందని పరిగి శాసనసబ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు.గురువారం వికా రాబాద్ జిల్లా కుల్కచర్ల మండ పరిదిలోని పీరంపల్లి గ్రామంలో మోత్కూరి సాయిలు అనారోగ్యంతో మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయలు తాను అందుబాటులో లేక పోయినా తన అనచరుల ద్వార ఆర్థిక సహయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రైతుల అభి వృద్దే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టి పని చేస్తున్నదని వారి సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్‌దని అయన తెలిపారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టి అభ్యర్థులను అఖండ మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటి చైర్మన్ వీరేశం బిఆర్ఎస్ పార్టి నాయకులు,భాదిత కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సంక్షేమానికి పెద్దపీట

మొయినాబాద్, మే 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీఠ వేసిందని, ఎంపీపీ.నక్షత్రం జేవంత్, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్ అన్నారు, గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు జనుముల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంలో తెలంగాణ రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు, పోరాడి సాధించుకున్న తరువాత, తెలంగాణలో రైతుల సంక్షేమానికి పెద్దపీఠ వేసిందన్నారు. పీఎసిఎస్ చైర్మెన్ చంద్రారెడ్డి, తోల్కట్ట సర్పంచ్ కె.శ్రీనివాస్, ఎంపిటీసీలు భట్టు మల్లేష్, అర్జున్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యాక్షులు గునుగూర్తి జేవంత్, మాజి ఎంపిటీసి వెంకటేష్, నాయకులు ఇంద్రారెడ్డి, నర్సింహరెడ్డి, ఎట్టయ్యగౌడ్ పాల్గొన్నారు.

జలమండలి జీఎంకు వినతి పత్రం అందజేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్ దృశ్యం

సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి

రామచంద్రాపురం, మే 18, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలో నూతన డ్రైనేజీ లైన్‌ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్ జలమండలి జీఎం రాజశేఖర్‌రెడ్డికి గురువారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్‌యాదవ్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులు సభ దృష్టికి తెచ్చినట్లు గుర్తు చేశారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులకు వినతి పత్రం అందచేసినట్లు పేర్కొన్నారు. తానందచేసిన వినతి పత్రానికి అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామి చేసినట్లు కార్పోరేటర్ వివరించారు. ఇదిలా ఉండగా సాయినగర్ కాలనీలో బస్సు డిపో రోడ్డులో డ్రైనేజి లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయి రెండు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు పాట్లు పడుతున్నారని, మంజురైన నిధులతో పనులు ప్రారంభించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించాలని సూచించగా జీఎం తగు చర్యలు తీసుకుంటామని హామి చేశారన్నారు.

ధాన్యం సేకరణలో రైతులు ఆందోళన చెందొద్దు

ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది : జిల్లా అధికారి వనజాత

రైస్‌మిల్‌ను సందర్శించి పరిశీలిస్తున్న జిల్లా అధికారి వనజాత

గుమ్మడిదల, మే 18, ప్రభాతవార్త: గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ అన్నపూర్ణ రైస్‌మిల్ స్థానిక తహశీల్దార్ సుజాతతో కలిసి జిల్లా అధికారి వనజాత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేసే కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేసుకోవాలని, రోజుల తరబడి ధాన్యం వాహనాలలో బయట నిల్వలు ఉండకుండా గోడౌన్‌ల్లో నిలువ చేసే విధం చర్యలు చేపట్టాలని రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. స్పెషల్ అధికారిని నియమించి రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యం గోదాములలో భద్రపరచాలని కోరారు. అవసరమైతే మరికొన్ని గోదాములను లీజ్‌కు తీసుకొని నిల్వ ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులకు రైస్‌మిల్ నిర్వాహకులకు చేపట్టే చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటి తహశీల్దార్ సురేష్, గుమ్మదల డిప్యూటి తహశీల్దార్ కమలాకర్‌రావు, రెవెన్యూ ఇన్సెపెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ సహకార సంఘం అధికారి లక్ష్మణ్ నాయక్, అగ్రికల్చర్ ఏఈఓ చందర్, అక్షిత, ఐకెపి కృష్ణ, వీఆర్ఏ మహేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి : ఏఎస్ఐ

ఆన్‌లైన్ మోసాలపై ఇటుక బట్టి కార్మికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గుమ్మడిదల, మే 18, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం అన్నారం ఇటుక బట్టిల్లో పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన లేబర్‌కి గుమ్మడిదల పోలీసులు ఏఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను కార్మికులకు చెప్పారు. ఆండ్రాయిడ్ ఫోన్ వాడుతున్న కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తుంటారని వారికి మెసేజ్ ద్వారా లింకులు రావడంతో ఓపెన్ చేసినచో ఓటీపీ ఫోన్ ద్వారా చెప్పినచో డబ్బులు బ్యాంకు అకౌంట్ ద్వారా మోసాలు జరుగుతున్నాయని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇటుకబట్టిల యాజమాని మద్ది ప్రతాప్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఇంచార్జ్ సర్పంచ్, జడ్పీటిసి

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పథంలో అన్నారం

గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ మెడిపల్లి మురళి

గుమ్మడిదల, మే 18, ప్రభాతవార్త: గ్రామాలలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుమ్మడిదల జడ్పీటిసి కుమార్‌గౌడ్, ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి అన్నారు. అన్నారం గ్రామంలో హానర్ ల్యాబ్స్ సౌజన్యంతో రూ.50 లక్షల సిఎస్ఆర్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు పనులను జడ్పీటిసి చిన్నపాపని కుమార్‌గౌడ్, ఏఈ మల్లేశం, గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి, నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి కుమార్‌గౌడ్, ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహకారంతో మండలంలోని మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చొరవతో సిఎస్ఆర్ నిధులతో గ్రామం అభివృద్ధి దిశ మారబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి సుదర్శన్, పంచాయతీరాజ్ అధికారి మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హేస్సేన్, నాయకులు ఫయాజ్, తుపాకుల రాజు, శేఖర్‌గౌడ్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షురాలికి ఘన సన్మానం

తూర్పు నిర్మల రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతల దృశ్యం

సదాశివపేట, మే 18, ప్రభాతవార్త: రెండవ మారు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా నియమితులైన సంగారెడ్డి ఎమ్మెల్యే సతీమణి తూర్పు నిర్మలరెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణ యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు దిడిగి నగేష్ తన అనుచరులతో చేరుకుని తూర్పు నిర్మల జగ్గారెడ్డిని శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జండా ఎరగడం తధ్యమని, అందుకు వంతు సేవలు అందిస్తామని నాయకులు నిర్మలరెడ్డికి హామి చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ రాయపాటి రమేష్, తుకారాం, కళ్యాణ్‌రాజు, రాఘవేందర్, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకులు ఆకుల శోభ, లక్ష్మి, స్వరూప తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు బిఎమ్ఆర్ ఫౌండేషన్ అండ

- చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

కుల్కచర్ల మే 18 ప్రభాతవార్త : బాధిత కుటుంబాలకు బిఎమ్మ ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని చైర్మన్ డిసిసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల చైర్మన్ మనోహర్‌రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని తిర్మలాపూర్ గ్రామంలో గుండుమల్ల వెంకమ్మ మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం 10వేల రూపాయలు, పీరంపల్లి గ్రామంలోని మోత్కూరి సాయిలు అంత్యక్రియలకు 5వేల రూపాయలు తాను అందుబాటులో లేకపోయినా తన అనుచరుల ద్వార ఆర్థిక సహయం అందజేశారు.

తల్లుల సాధికారతకు ది లాంచ్ ఆఫ్ మదర్ ఇండియా

మదర్స్‌డే సందర్భంగా మే14న దుబాయ్లోని ప్రతిష్టాత్మక అర్మానీ హోటల్ బుర్జ్‌ఖలీఫాలో మదర్ ఇండియా ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. భారతదేశం, ఉఏఈ, సౌదీ ఆరేబియా యునైటెడ్ కింగ్డమ్ మరియు జపాన్ల నుంచి ఇతర వ్యాపారవేత్తలు మరియు ప్రతినిధులలో శ్రీమతి సబిహా షేక్, లలితారాజ్ పండిట్, సలేహ్ ష్వాల్ అల్ యామిడాన్ లుండ్క్విస్టతో సహా పలువురు ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో మదర్ ఇండియా కార్యమానికి విస్తృత మద్దతు ప్రదర్శించింది.

దర్జాగా మద్యం విక్రయాలు

తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఏరులై పారుతున్న వైనం

విషయం వెలుగులోకి వస్తే నామాత్రంగా తనిఖీలు

చిరు వ్యాపార దుకాణం ఏర్పాటు చేసి దర్జాగా మద్యం విక్రయం చేస్తున్న దుకాణాల సముదాయాలు

కౌడిపల్లి, మే 18, ప్రభాతవార్త: జిల్లాలోనే రెండవ పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం వద్ద నిత్యం మద్యం విక్రయాలతో ఏరులై పారుతున్న మద్యం. తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం దేవాదాయ ధర్మ దాయ శాఖలోనిది అయ్యినందున ప్రతి యేట ఆలయ ప్రాగంణంలో గల వ్యాపార దుకాణాలకు ఈ ఓ ఆధ్వర్యంలో నిర్వహించే వేలం పాటలో అధిక ధరకు పాట పాడి దుకాణాలను దక్కించుకున్న వ్యక్తులు ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు లేకున్న బెల్టు షాపు దుకాణాలుగా మార్చి మందు బాబులకు మద్యం బాటిల్స్‌ను విక్రయించి సోమ్ము చేసుకోవడం యజమాన్లు చేస్తుంటారు. కాగా ఈ యేడు ఈఓ, దేవాదాయ కమీషనర్ వేలం పాటకు ముందుగానే ఆలయం చుట్ట కిల్లో మీటర్ దూరం వరకు ఏలాంటి మత్తు పదార్థాలు, మద్యం విక్రయం చేయవద్దని గట్టి హెచ్చరించిన విషయం విధితమే. ప్రభుత్వ అధికారుల హెచ్చరికలను లేక్క చేయకుండా ఈ యేడు సైతం శ్రీ నల్ల పోచమ్మ ఆలయ అదీనంలో ఉన్న నాల్గు దుకాణాలను పెద్ద మొత్తంలో పాట పాడి దక్కించుకున్నారు. వీరితో పాటు ఆలయానికి 2వందల మీటర్ల దూరంలో మరో నాల్గు దుకాణాలు కలిపి 8 దుకాణాలలో మంచి పేరున్న బ్రాండులతో కూడిన మద్యం బాటిల్స్ స్టాల్స్‌గా ఏర్పాటు చేసి దర్జాగా మద్యం విక్రయం చేస్తున్నారు. వారంలో మూడు రోజులు అనగా మంగళ, గురు, ఆది వారం రోజుల్లో ఆలయంకు భక్తులు పెద్ద మొత్తంలో దర్శించుకోవడానికి వచ్చిన రోజు మద్యం పెద్ద మొత్తంలో విక్రయాలు జరుగుతుంటాయి. సుమారుగా ప్రభుత్వం అనుమతులతో నడిచే మద్యం దుకాణం విక్రయాలను దాటివేస్తారు. మిగిలిన రోజుల్లో తక్కువ మొత్తంలో మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. కాగా తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ దుకాణాలను దక్కించుకున్న వారు కిరాణ షాపుకు బదులుగా మద్యం బాటిల్స్‌ను పెద్ద మొత్తంలో నిలువ చేసుకుంటూ మద్యం వ్యాపారం దర్జాగా నడిపిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండియే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇదే అసరాగా చేసుకుని భక్తులను మద్యం సేవించడానికి ఆకర్షితులుగా కావడానికి దుకాణదార్లు బహిరంగా మంచి పేరున్న బ్రాండ్ విస్కి, బీరు బాటిల్స్‌ను కౌంటర్‌పై పెట్టి అధిక ధరలకు విక్రయం చేస్తుంటారు. ప్రభుత్వం ప్రకటించిన మద్యం ధరల కంటే రూ. 20 ల నుండి రూ. 60ల వరకు అధిక ధరలకు మద్యం విక్రయించి మందుబాబులను నిలువు దొపిడి చేస్తున్నారు. ఆలయం వద్ద ఏలాంటి అనుమతులు లేకుండా మందు బాబులకు అనుకూలంగా మద్యం సేవించడానికి విలుగా గదులను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన చిరుతిండి పదార్థాలను, డీస్పోగ్లాసులు, నాసిరకమైన నీటిబాటిల్స్‌లను అధిక ధరలకు విక్రయం చేసి దుకాణాదార్లు సోమ్ము చేసుకుంటున్నారు. ఇంత పెద్ద మొత్తంలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న విషయం స్థానిక అబ్కారి అధికారులకు తెలిసిన నెల నెల మాముల మత్తుల్లో చూసి చూడనట్లు వ్యవహారిస్తారు. ఏవరైనా బెల్టుషాపుల నిలువుదొపిడి సమాచారం ఎక్సైజ్ అధికారులకు అందిస్తే నామాత్రంగా తనిఖీలు చేసి, చిన్నపాటి కేసులు నమోదు చేయడం పరిపాటుగా మారింది. తమ కుటుంబం బాగుండాలని అమ్మవారిని ధర్శించుకోనే భక్తులు కొంత మంది కుటుంబీకులు, కొరిన కొరికలు తీర్చిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకోవడానికి కుటుంబం సభ్యులతో పాటు బంధుమిత్రులతో కలిసి వచ్చిన భక్తులకు ఇక్కడ కూడ తమ భర్తలు తాగుబోతులుగా మారి భార్యల మనస్శాంతి లేకుండా చేస్తున్న మద్యం దుకాణాదార్లుపై మ ండిపడిపోతున్నారు. ఇదే విషయంపై నర్సాపూర్ ఎక్సైజ్ సిఐని వివరణ కోరగా తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద మద్యం విక్రయాలు చేస్తున్నట్లు ఎలాంటి పిర్యాదులు రాలేవని, ప్రభుత్వం అనుమతులు లేకుండా మద్యం విక్రయం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ జిల్లా ఉన్నతాధికారులు తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద మద్యం విక్రయం చేసే వ్యాపారులపై ఆకస్మీకంగా దాడులు జరిపి, వారిపై కేసులు నమోదు చేసి, ఇలాంటి వ్యవహారం పునరావృత్తం కాకుండా చేస్తారో.... లేదో... వెచ్చి చూడాల్సిందేనా...?

దుకాణం వెనుక బాగంలో సిట్టింగ్ హాల్స్ ఏర్పాటు చేసిన దృశ్యం